


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 149 | గురువారం 6 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50



## నేడే బీహార్‌లో
## తొలి దశ ఎన్నికలు

**పాట్నా, సూర్య వాస్తవం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిదశ గురువారం జరగనుంది. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. గురువారం 18 జిల్లాలోని 121 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ తొలి దశలో 1,314 మంది అభ్యర్థులు పోటీ పడుతుండగా, 3 కోట్ల 75 లక్షల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పాట్నాతో సహా దర్భంగా, మధేపుర, సహర్సా, ముజఫర్‌పుర, గోపాల్‌గంజ్, సివాన్, సరన్, వైశాలి, సమస్తిపుర్, బెగుసరాయి, లఖిసరాయి, ముంజెర్, షేక్‌పుర, నలంద, బక్సర్, భోజ్‌పుర జిల్లాలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమయి సాయంత్రం 6 గంటలకు ముగుస్తుంది. అయితే భద్రతా కారణాల రీత్యా సిమ్రి భక్తియార్‌పూర్, మహిషి, తారాపూర్, ముంగేర్, జమాల్‌పూర్, సూర్యగఢ అసెంబ్లీ సెగ్మెంట్‌లోని 56 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ సమయాన్ని సాయంత్రం 5 గంటలకు కుదించారు. తొలి దశ ఎన్నికలు జరిగే

- మిగతా 2లో..

# హర్యానాలో
# 25 లక్షల ఫేక్ ఓట్లు

- బీజేపీ, ఈసీ కుమ్మక్కు
- ఓటు చోరీ వ్యవస్థను తీసుకొచ్చిన ప్రధాని, ఈసీ
- దీన్ని బీహార్‌లో కూడా అమలు చేస్తారు
- రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** హర్యానాలో 25 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని, వీరితోనే అక్కడ గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ అఖండ విజయాన్ని ఓటమిగా మార్చడానికి "ఆపరేషన్ సర్కార్ చోరి"ని ప్రధాని మోడీ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రారంభించాయన్నారు. ప్రధాని మోడీ, ఇసి దేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి " క్రమబద్ధమైన ఓటు చోరి " వ్యవస్థను తయారు చేసిందని, దీన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. బుధవారం నాడు ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ "దిహెచ్-ఫైల్స్" అనే ప్రెజెంటేషన్‌తో నకిలీ ఓట్లను ఆధారాలతో సహా వెల్లడించారు. బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై హర్యానాలో ఓట్ల దొంగతనంతో ఆ పార్టీని గెలిపించిందని విమర్శించారు. తాను ఇసిని వంద శాతం రుజువుతో ప్రశ్నిస్తున్నానని తెలిపారు. డూప్లికేట్, ఫేక్ ఓటర్లతో బిజెపి విజయానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి), ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సహకరిస్తున్నట్లు విమర్శించారు. ఫేక్ ఓట్లకు సంబంధించిన

- మిగతా 2లో..



## మహిళా సాధికారతకు కృషిచేస్తున్నాం

- ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరి
- లండన్‌లో ఐవోడీ సంస్థ నుంచి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు స్వీకరణ

**అమరావతి, సూర్య వాస్తవం:** ఎన్టీఆర్ ట్రస్టు తరఫున సంజీవని ఉచిత హెల్త్ క్లినిక్స్, మొబైల్ హెల్త్ క్యాంప్స్, సురక్షితమైన తాగునీరు అందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా మంగళవారం అర్ధరాత్రి లండన్‌లో ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్

- మిగతా 2లో..



## ఆడపిల్లల జీవితాలతో ఆటలా

### హోంమంత్రి అనిత ఆగ్రహం

**అమరావతి, సూర్య వాస్తవం:** జగన్, వైసీపీ, జగన్ రోత పత్రిక.. రాష్ట్రంలో ఎక్కడైనా ఏదైనా సంఘటన జరుగుతుందా అని గోతికాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారని హెూం మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా కథలల్లేసి, సినిమాలు తీసేస్తున్నారని.. సొంత పేపర్‌లో అబద్ధపు

- మిగతా 2లో..



- జగన్ పై మంత్రి సవిత ఫైర్
- సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిన ఘనత నీదే
- ఇదేమిటని ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్టులకు పాల్పడలేదా..?
- కల్తీ మద్యం వెనుక ఉన్నది జోగి రమేష్
- ఈ మాటన్నది ఏ1 జనార్దనావు
- బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు
- టీడీపీతోనే బీసీల అభ్యున్నతి
- రూ.1000 కోట్లతో ఆదరణ 3.0
- ముగిసిన వివిధ బీసీ కులాల కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

### ● చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేస్తాం : మంత్రి సవిత

**విజయవాడ, పబ్లిక్ టుడే :** 'కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ అరెస్టయినప్పుడు బీసీలు గుర్తుకొచ్చారా.. మీ పాలనలో వెనుకబడిన తరగతులపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ అరెస్టులు చేసినప్పుడు ఏమైంది నీ మొసలి కన్నీరు..? ' అంటూ జగన్ ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రశ్నించారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, అయిదేళ్ల పాటు అన్ని విధాలా వెనుబడిన వర్గాలను అణగదొక్కిన ప్రబుద్ధుడు జగన్ అని మండిపడ్డారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తోందని, దీనిలో భాగంగానే రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని



శ్రీకారం చుట్టామన్నారు. ఈ పథకం కింద కుల, చేతివృత్తులవారికి ఆధునిక పరికరాలు అందజేసి, వారికి శాశ్వత ఉపాధి కల్పించనున్నామని మంత్రి సవిత వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో నిర్వహిస్తున్న బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల వర్క్ షాప్ ముగింపు సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఆది నుంచి బీసీల సంక్షేమానికి టీడీపీ అవిరళ కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు బీసీల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోగాని, విభజిత ఏపీలో గాని ఎన్నడూ లేనివిధంగా బీసీల అభ్యున్నతికి ప్రస్తుత ఆర్థిక

- మిగతా 2లో..

## నేడే బీహార్‌లో
# తొలి దశ ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)
నియోజకవర్గాల్లో ఆర్జెడి నాయకులు తేజస్వి యాదవ్ పోటీ పడుతున్న రఘోపూర్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి పోటీ చేస్తున్న తారాపూర్, లాలూప్రసాద్ యాదవ్ మరో కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ బరిలో ఉన్న మహూతో పాటు సిపిఎం పోటీ చేస్తున్న మాంఝి, బిభూతిపూర్, పిప్రా వంటి కీలక నియోజకవర్గాలు ఉన్నాయి. బీహార్‌లోని మొత్తం 243 స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నెల 11న రెండో దశలో మిగిలిన 122 స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు 14న జరగనుంది.

# మహిళా సాధికారతకు కృషిచేస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)
(ఐవోడీ) సంస్థ నుంచి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హోదాలో ఆ సంస్థకు ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో ప్రకటించిన గోల్డెన్ పీకాక్ అవార్డును అందుకున్న తర్వాత ఆమె ప్రసంగించారు. తనకు వచ్చిన అవార్డు.. సేవకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానన్నారు. మహిళా సాధికారిత కోసం పనిచేస్తున్నామని, వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వొకేషనల్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు వారి సామర్థ్యాలు పెంచేందుకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలుస్తున్నామని, వారి జీవితం సాధారణ స్థితికి చేరుకునే వరకు చేయూతనిస్తున్నామని చెప్పారు. ఏపీ, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు సాయం అందిస్తున్నామన్నారు. 'ప్రజల జీవన విధానంలో మార్పుచేర్పులకు సంబంధించిన అంశాల్లోనూ సలహాలు అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేస్తున్నాం. అందరికీ సమాన అవకాశాలు లభించాలన్న ఆశయానికి అనుగుణంగా పనిచేస్తున్నాం' అని వివరించారు.

# హర్యానాలో 25 లక్షల ఫేక్ ఓట్లు

(మొదటిపేజీ తరువాయి)
ఫోటోలు, రికార్డులను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌తో ఆయన మీడియా ఎదుట ప్రదర్శించారు.

**ప్రతి 8 మంది ఓటర్లలో ఒకరు నకిలీ**

హర్యానా ఎన్నికల్లో 25,41,144 మంది నకిలీ ఓటర్లు ఉన్నారని, అంటే ప్రతి ఎనిమిది మంది ఓటర్లలో ఒక నకిలీ ఓటరు ఉన్నారని రాహుల్ గాంధీ తెలిపారు. ఎన్నికల కమిషన్ నకిలీలను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. ఎందుకంటే అలా చేస్తే, అది నిష్పాక్షికమైన ఎన్నికలకు అవకాశం ఉంటుందని, అయితే ఎన్నికల కమిషన్ నిష్పాక్షికమైన ఎన్నికలను కోరుకోవటం లేదని విమర్శించారు. నిరాశ్రయులైన వారికి సున్నా నంబర్ ఇంటిని ఇస్తామని, సున్నా నంబర్ ఇళ్ల వాస్తవం అదేనని సిఈసి జ్ఞానేష్ కుమార్ చెబుతున్నారని, అయితే ఆయన దేశ ప్రజలకు "అబద్ధం" చెబుతున్నారని విమర్శించారు. హర్యానా ఫేక్ ఓటర్ల జాబితాలో బ్రెజిల్ దేశ మోడల్ కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. రారులోని 10 పోలింగ్ బూత్‌ల్లో ఆ మోడల్ సుమారు 22 సార్లు ఓటు వేసినట్లు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ మోడల్‌కు చెందిన అఫీషియల్ సోషల్ మీడియా పేజీని కూడా చూపించారు. ఆమెకు సీమా, స్వీటీ, సరస్వతి వంటి పేర్లను ఉపయోగించారని తెలిపారు. హర్యానా ఓటర్ల జాబితాలో ఓ మహిళ పేరు 223 సార్లు ఉన్నట్లు రాహుల్ మరో ఉదాహరణ ఇచ్చారు. బిజెపితో అనుబంధం ఉన్న వేలాది మంది ఉత్తరప్రదేశ్, హర్యానా రెండింటిలోనూ ఓటు వేశారని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి నాయకులు హర్యానాలో ఓట్లు వేసిన ఆధారాలను ఆయన మీడియా ముందు ప్రజెంట్ చేశారు. కౌంటింగ్‌కు రెండు రోజుల ముందు బిజెపి గెలుస్తుందని, బిజెపికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఉందని ప్రస్తుత హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైని చేసిన వీడియోను కూడా రాహుల్ గాంధీ ప్రదర్శించారు. హర్యానా ఫలితాలకు ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ విజయాన్ని సూచించాయని, ఆశ్చర్యకరమైన మరో విషయం ఏమిటంటే హర్యానాలో మొదటిసారిగా పోస్టల్ ఓట్ల ఫలితం కంటే భిన్నంగా ఉందని అన్నారు. హర్యానా ఎన్నికల ఓటర్ల జాబితా నుంచి 3.5 లక్షల ఓట్లను ఈసి తొలగించిందని, వీరిలో అనేక మంది ఓటర్లు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసినట్లు ఆయన తెలిపారు. హర్యానాలో ఎన్నికలు జరగలేదని, అక్కడ దోపిడీ జరిగిందన్నారు. తాను చేస్తున్న ఆరోపణలకు ఇసి రికార్డులే సాక్ష్యాలు అని, వాటిని పరిశీలించి, మన ఎన్నికల తీరు ఎలా ఉంటుందో మీకు చూపిస్తున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. బీహార్‌లోనూ ఇదే జరుగుతుందని, ఈ వ్యవస్థను మార్చలేమని, ఎందుకంటే ఓటర్ల జాబితా చివరి నిమిషంలో తయారవుతుందని, ఇది ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని చంపడమే అని ఆయన పేర్కొన్నారు.

**ఇంతకు ముందే ఎందుకు చెప్పలేదు : ఈసీ**

హర్యానాలో ఓట్ల చోరీ జరిగిందన్న రాహుల్‌గాంధీ విమర్శలకు ఎన్నికల సంఘం స్పందించింది. గత ఏడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, మరి ఇప్పటి వరకూ ఎందుకు ఓట్ల చోరీ గురించి ఫిర్యాదు చేయలేదని ఇసి ప్రశ్నించింది. ఇంతకు ముందు కాంగ్రెస్ నుంచి ఎలాంటి అభ్యంతరాలు రాలేదని తెలిపింది. నకిలీ ఓట్లను గుర్తించడానికి, ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు రాజకీయ పార్టీలకు బూత్ స్థాయి ఏజెంట్ల నియామకానికి అనుమతిచ్చామని తెలిపింది. రాహుల్ గాంధీ లేవనెత్తిన అభ్యంతరాలపై విచారణ చేపడ తామని లేదా పరిశీలిస్తామని ఇసి చెప్పకపోవడం గమనార్హం.


# పీపీపీ విధానంలో 'పర్యాటక' అభివృద్ధి

## - వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శనలో మంత్రి దుర్గేష్

**అమరావతి, సూర్య వాస్తవం:** రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్(పిపిపి) విధానంలో అభివృద్ధి చేస్తున్నామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. లండన్ పర్యటనలో భాగంగా వరల్డ్ ట్రావెల్ మార్కెట్-2025 ఎగ్జిబిషన్‌కు రెండోరోజైన బుధవారం మంత్రి దుర్గేష్ పాల్గన్నారు. ఎపిలో ఉన్న పర్యాటక ప్రదేశాలను చూసి సహజ సౌందర్యాలను ఆస్వాదించాలని కోరారు. ఏడాది కాలంలోనే తాము రూ.12వేల కోట్ల పెట్టుబడులను పర్యాటక రంగంలో ఆకర్షించామని చెప్పారు. పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామని తెలిపారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, అన్ని రకాల రాయితీలు అందిస్తున్నామని తెలిపారు.

# ఆనాడు బీసీలు గుర్తుకు రాలేదా...?

(మొదటిపేజీ తరువాయి)
సంవత్సరం బడ్జెట్ లో రూ.47,456 కోట్లు కేటాయించారన్నారు. ఇదొక చరిత్రన్నారు. బీసీ విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నామని, బీసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.
మరోసారి ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించడానికి చర్యలు ప్రారంభించారని, ఇందుకోసం రూ.1000 కోట్లు కేటాయించారని వెల్లడించారు. ఆదరణ 3.0 పథకంలో భాగంగా కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందివ్వనున్నట్లు వెల్లడించారు. ఏయే వృత్తుల వారికి ఎటువంటి పరికరాలు కావాలో తెలుసు కోవడమేఈ వర్క్ షాపు ప్రధానోద్దేశమన్నారు. కుల, చేతివృత్తుల వారికి ఆధునిక పరికరాలు అందజేసి, శాశ్వత ఉపాధి కల్పించడమే సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాన ఉద్దేశమన్నారు.



**బీసీల పేరుతో డైవర్షన్ రాజకీయాలు**

స్వార్థపూరిత రాజకీయాలకు జగన్ రెడ్డి కేరాఫ్ అడ్రాస్ అని మంత్రి సవిత మండిపడ్డారు. అధికారంలో ఉన్న అయిదేళ్ల బీసీలను అన్ని విధాలా వేధింపులకు పాల్పడి, వారికి నరకం చూపిన ప్రబుద్ధుడు జగన్ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించాడని, ఇదేమిటని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేయించిన చరిత్ర ఆయనదేని అన్నారు. కల్తీ మద్యం తయారీ, అమ్మకాల్లో జోగి రమేష్ ను పోలీసులు అరెస్టు చేయడంతో బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెర తీశాడన్నారు.

**బీసీల ద్రోహి జగన్**

జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాలపై వేధింపులకు పాల్పడినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. బీసీ నిధులు పక్కదారి పట్టించడంపై జగన్ ప్రభుత్వాన్ని నిలదీయడంతో, ఆ సంఘ నాయకులైన ప్రస్తుత మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు వెనుబడిన తరగతులు వారు గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు. నా బీసీలంటూ ఓట్లు వేయించుకుని, వారిని అన్ని విధాల అణచివేసిన చరిత్ర జగన్ దేనన్నారు. ఆయన బీసీల ద్రోహి అని మండిపడ్డారు. కల్తీ మద్యం తయారీలో జోగి రమేష్ ఉన్నట్లు ఏ 1 జనార్ధనరావు పోలీసులకు చెప్పాడన్నారు. జనార్ధనరావు ఎవరో జోగి రమేష్ కు తెలియదని జగన్ చెబుతున్నాడన్నారు. తాను, జనార్ధనరావు ఫ్యామిలీ ఫ్రెండ్స్ మని జోగి రమేష్ అంటున్నాడని, ప్రజలు ఎవరి మాటలు నమ్మాలని మంత్రి సవిత ప్రశ్నించారు. జోగి రమేష్ పై ఉన్న ప్రేమ బీసీలపై జగన్ కు లేదన్నారు. బీసీల పేరుతో జగన్ డైవర్షన్ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కక్ష సాధింపులకు తావేలేదన్నారు. కల్తీ మద్యం తయారీలో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**కౌండిన్య మహార్షికి ఘన నివాళులు**

అంతకుముందు బీసీ కార్పొరేషన్ల చైర్మన్ల సమావేశంలో డిన్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి మంత్రి సవిత ఘన నివాళురల్పించారు గౌడ కులస్తులకు కౌండిన్య మహర్షి మూల పురుషుడని, ఆయన వేదపండితుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి వెంకటగురుమూర్తి, రెడ్డి అనంతకుమారి సహా 17 మంది చైర్మన్లు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల జీవితాలతో ఆటలా

(మొదటిపేజీ తరువాయి)
కథనాలు రాస్తున్నారని ఆక్రోశించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఏలూరులో ఓ వివాహిత తన కుటుంబ సమస్యల కారణంగానో, తనకు ఉన్న అలవాటు వల్లనో మద్యంతాగి, ఆసుపత్రిలో చికిత్స పొందితే.. ప్రైవేటు స్కూల్ బాలికపై లైంగికదాడి అని సాక్షిలో రాశారు. మరుసటిరోజు ఆమె బాలిక కాదని, వివాహిత అని రాశారు. వైసీపీ సోషల్‌మీడియా ఖాతాలో బాలికపై లైంగిక దాడి అని ట్వీట్ చేశారు. సభ్యసమాజం తలదించుకునేలా జగన్ పత్రిక రాతలు ఉన్నాయి. ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు వైద్యులెవరూ చెప్పలేదు. నిర్ధారించలేదు. స్పృహలోకి వచ్చాక ఆమె కూడా ఇదే విషయం చెప్పారు. ఇప్పటి వరకు చావులపై రాజకీయాలు చేస్తున్న జగన్ అండ్‌కో ఇప్పుడు ఆడపిల్లల మానమర్యాదలపైనా రాజకీయాలు చేయడం సిగ్గుచేటు' అని అనిత మండిపడ్డారు.

# 2 గంటల్లో శ్రీవారి దర్శనం

## శారదా పీఠానికి భూముల లీజులు రద్దు: టీటీడీ చైర్మన్

**హైదరాబాద్, సూర్యవాస్తవం :** తిరుమల శ్రీవారి దర్శనం రెండు గంటల్లోనే పూర్తయ్యేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామని టీటీడీ బోర్డు చైర్మన్ బీ.ఆర్. నాయుడు అన్నారు. దీనికోసం ఏఐ సాయంతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. దీనికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందని, త్వరలోనే భక్తులకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. బోర్డు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి గురువారానికి ఏడాది అయిన సందర్భంగా బుధవారం ఆయన హైదరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. శ్రీవాణి ట్రస్టు కింద దళిత వాడల్లో వెంకన్న ఆలయాలను నిర్మించనున్నామని, ప్రాథమికంగా 5వేలకు పైగా వాడల్లో నిర్మాణాలను ప్రతిపాదించినట్టు తెలిపారు.

## సంపాదకీయం

# దిగొస్తున్న అగ్రరాజ్యం

రాబోయే పదేళ్లలో రక్షణ రంగంలో సహకారం పెంపొందించుకోవడా నికి వీలైన మౌలిక విధానంపై భారత్, అమెరికా మధ్య ఒక ఒప్పందం కుదిరింది.అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేత్, భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మధ్య కౌలాలంపుర్‌లో జరిగిన సమావేశం తర్వాత ఈ ఒప్పందాన్ని ప్రకటించారు.'ఈ ఒప్పందం సమన్వయం, సమాచార మార్పిడి, సాంకేతిక సహకారాన్ని పెంపొందిస్తుంది. ప్రాంతీయ స్థిరత్వాన్ని పెంచుతుంది. సంఘర్షణలు పెరగకుండా నివారిస్తుంది' అని పీట్ హెగ్సేత్ ఎక్స్‌లో రాశారు.అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్, భారత్‌పై 50 శాతం సుంకాలు విధించాక, ఉద్రిక్తంగా మారిన సంబం ధాలను చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నవేళ, రెండుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి తుదిరూపు ఇచ్చే ప్రయత్నాల్లో ఉన్న సమయంలో ఈ ఒప్పందం కుదిరింది.ట్రంప్ టారిఫ్‌లలో రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేసినందుకు జరిమానాగా విధించిన 25 శాతం కూడా కలిసి ఉంది.'ఇప్పటికే బలంగా ఉన్న మన రక్షణ భాగస్వామ్యంలో ఈ ఒప్పందం ఒక కొత్త శకానికి నాంది పలుకుతుంది. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ అనేది మూల స్తంభంగా ఉంటుంది. స్వేచ్ఛాయుత, బహిరంగ, నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని సురక్షితంగా మార్చడానికి ఈ ఒప్పందం చాలా ముఖ్యం' అంటూ భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ఒప్పందం గురించి సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.రెండు దేశాల మధ్య టారిఫ్ వివాదాల ప్రభావం గురించి యురేషియా గ్రూప్ థింక్ ట్యాంక్ ప్రమిత్ పాల్ చౌధరీని బీబీసీ ప్రతినిధి షెర్లిన్ మోలాన్ ప్రశ్నించారు.'ఈ ఒప్పందం ఈ ఏడాది జులై-ఆగస్టులో పూర్తి కావాల్సింది. కానీ, పాకిస్తాన్‌తో సంఘర్షణను ముగించానంటూ ట్రంప్ చేసిన ప్రకటనలపై భారత్ అసంతృప్తి చెందడం వల్ల అది ఆలస్యమైంది' అని ప్రమిత్ పాల్ అన్నారు.రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాల శ్రేణిలో ఇది తాజా ఒప్పందమని ప్రమిత్ పాల్ వ్యాఖ్యానించారు.'ఈ ఒప్పందం రెండు దేశాల సైన్యాల మధ్య సమన్వయాన్ని పెంచుతుంది. భారత్‌కు సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. రక్షణ రంగంలో రెండు దేశాల సైన్యాలు కలిసి పనిచేయడం సులభమవుతుంది' అని ఆయన అన్నారు. ఇటీవలికాలంలో భారత్, అమెరికా తమరక్షణ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయి.ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికాలో పర్యటించారు. ట్రంప్‌తో జరిగిన చర్చల్లో రక్షణ అంశం ప్రధానంగా చర్చకు వచ్చింది.భారత్‌కు సైనిక సామగ్రి విక్రయాలను అనేక బిలియన్ డాలర్లకు పెంచుతానని, దీంతో భారత్‌కు ఎఫ్-35 స్టెల్త్ యుద్ధ విమా నాలు లభించే మార్గం తెరుచుకుంటుందని ట్రంప్ అన్నారు.కానీ అప్పటి నుంచి, రష్యా నుంచి చౌకగా భారత్ చమురును కొనడం, రష్యాతో భారత్‌కు ఉన్న దీర్ఘకాల రక్షణ సంబంధాలు ట్రంప్ ప్రభుత్వానికి ఆందోళన కలిగించే అంశాలుగా మారాయి.రెండు దేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం ఎంత ముఖ్యమైనదని సనా హష్మీని ఆయన అడిగారు.' ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ట్రంప్ ట్వీట్లకు, ఆయన సోషల్ మీడియా కార్యకలాపాలకు మనం చాలా ప్రాముఖ్యం ఇస్తున్నామని అనుకుం టున్నా. వీటి ఆధారంగానే మనం భారత్-అమెరికా సంబంధాలను అంచనా వేస్తున్నాం. రెండు దేశాల మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడిం దని చెబుతున్నాం. ఎవరైనా ఒక నాయకుడి మూలంగా ఒక రెండు దేశాల సంబంధాలు పెద్దగా ప్రభావితం కావు. ట్రంప్ పదవీకాలం ముగిసిన తర్వాత ఇప్పుడున్న పరిస్థితి మారుతుంది' అని సనా హష్మీ అభిప్రాయపడ్డారు.దక్షిణ కొరియాలో డోనల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమావేశమయ్యారు.చైనాపై విధించిన 'ఫెంటానిల్ టారిఫ్' లను కుదిస్తున్నట్లు ఆ సమావేశం తర్వాత ట్రంప్ ప్రకటించారు. ట్రంప్ షీ జిన్‌పింగ్ కలుసుకున్నప్పటికీ వారిద్దరి మధ్య సంబంధాలు సానుకూల దిశలో వెళ్తున్నాయని మనం చెప్పలేం. చైనాను ఎదుర్కోవడానికి అమెరికాకు భారత్ సహాయం చాలా అవసరం. ఇప్పటికీ అమెరికా దృష్టిలో భారత్ ప్రాధాన్యం చెక్కుచెదరకుండా అలాగే ఉంది.భారత్ పట్ల అమెరికా ఇప్పటికీ సానుకూలంగా ఉందని చెప్పడానికి తాజాగా కుదిరిన ఈ ఒప్పందమే నిదర్శనం. సుంకాల వివాదం, రష్యాతో భారత్ సంబంధాల తర్వాత కూడా భారత్‌తో అమెరికా ఈ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ట్రంప్ ఏం చెప్పినా రెండు దేశాల మధ్య రక్షణ సంబంధాలు పెరుగుతూనే ఉంటాయి. ఈ ఒప్పందం భారత్ కంటే అమెరికాకే చాలా ముఖ్యమని భావిస్తున్నా' అని సనా హష్మీ అన్నారు.రష్యా ఇప్పటికీ భారత్‌కు ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఉంది. అయితే, భారత్ ఆయుధాల్లో వైవిధ్యాన్ని, దేశీయ సామర్థ్యాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నందున భారత రక్షణ కొనుగోళ్లలో రష్యా వాటా క్రమంగా తగ్గుతోంది.అమెరికా నుంచి చమురు, రక్షణ కొనుగోళ్లను పెంచడానికి సిద్ధంగా ఉన్నట్లు భారత్ ఇటీవల సంకేతాలు ఇచ్చింది. ప్రస్తుతం భారత్, అమెరికా అత్యంత కీలకమైన వాణిజ్య ఒప్పందంలో నిమగ్నమై ఉన్నాయి. నవంబర్‌లో ఒక ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చాలా కాలంగా దీనికోసం ఎదురుచూస్తు న్నాయి. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 'శిక్ష'గా అభివర్ణిస్తూ ఈ ఏడాది ఆగస్టులో భారత దిగుమతులపై అమెరికా 50% సుంకం విధించింది.భారత్ ఈ విషయంలో జాగ్రత్తగా స్పందించింది. దేశీయ వినియోగదారుల ప్రయోజనాల కోసమే చమురు కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొంది.రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ అతి త్వరలో గణనీయంగా తగ్గిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ తనతో చెప్పారని ఇటీవలి కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక సార్లు అన్నారు.భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు. నిరుడు రష్యా నుంచి 52.7 బిలియన్ డాలర్ల విలువైన ముడి చమురును కొనుగోలు చేసింది.

# నారా లోకేష్‌లో ఎంత మార్పు



**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 5:** రాజకీయాల్లో ప్రతి అనుభవం అక్కరకు వస్తుంది. రాజకీయ పరిస్థితులు కూడా నేతలలో ఒక రకమైన మార్పునకు కారణం అవుతాయి. ఈ విషయంలో ఏపీ మంత్రి నారా లోకేష్ గురించి మనం ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు అన్నది ప్రత్యర్థులకు తెలుసు. సొంత పార్టీ వారికి తెలుసు. ఏపీ ప్రజలకు తెలుసు. లోకేష్ ప్రతి మార్పును గమనిస్తున్నారు ఈ రాష్ట్ర ప్రజలు. వ్యతిరేకించిన వారే గౌరవిస్తున్నారు. వ్యతిరేకంగా ప్రచారం చేసిన వారి ఫిదా అవుతున్నారు. ఒక నాయకుడికి ఇంతకంటే ఏం కావాలి. గోల్డెన్ స్పూన్ తో పుట్టే నాయకుడి కంటే.. గ్రౌండ్ లెవెల్ నుంచి కష్టాలు ఎదురొడ్డి నిలిచేవాడే నిజమైన నాయకుడిగా అవతరిస్తాడు. అటువంటి ఛాన్స్ వచ్చింది నారా లోకేష్ కు. తాత ఎన్టీఆర్ మాజీ ముఖ్యమంత్రి. తండ్రి చంద్రబాబు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పదవి అలంకరించిన వారు. మామ బాలకృష్ణ తెలుగు సినిమా ఇండస్ట్రీలో టాప్ మోస్ట్ యాక్టర్. అటువంటి నారా లోకేష్ ఎంట్రీ ఎలా ఉండాలి. తండ్రి చంద్రబాబు గ్రాండ్ ఎంట్రీ ఇవ్వగలిగారు. కానీ అంతే మించి రాజకీయ ప్రత్యర్థులను ఇచ్చారు. కానీ వాటన్నింటినీ దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు నారా లోకేష్.2024 ఎన్నికల వరకు లోకేష్ పై ఎవరికీ నమ్మకం లేదు. చివరకు సొంత పార్టీ శ్రేణులకు సైతం ఏదో ఒక మూల అపనమ్మకం. రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమై వచ్చారు. సొంత పార్టీతో పాటు ప్రజలలో చిన్నపాటి ముద్రతో బయలుదేరారు లోకేష్. కానీ కేంద్ర పెద్దలతో మమేకం అయిన తీరు, తన తండ్రి అక్రమ అరెస్టు సమయంలో తపన పడిన తీరు, కూటమి కట్టడంలో వ్యవహరించిన తీరు, అధికారంలోకి వచ్చిన తరువాత పాలనతో పాటు పార్టీ పై ముద్ర చాటిన తీరు? ఇలా ప్రతి అంశంలోనూ పై చేయి సాధిస్తూ వచ్చారు. ఇప్పుడు నారా లోకేష్ అంటే ఒక శక్తి, ఒక వ్యవస్థ అన్నట్టు మార్చుకున్నారు.లోకేష్ తీసుకున్న నిర్ణయం అద్భుతంగా ఉంటుంది. తనను తాను భావి నాయకుడిగా ఆవిష్కరించుకునే తీరు కూడా ఆకట్టుకుంటుంది. నిర్ణయాల్లో తప్పుడు వ్యవహారాలు ఉండవు. ఒకరి ప్రభావం కూడా ఉండదు. ఇటీవల జరిగిన రెండు ఘటనలే దానికి ఉదాహరణ. కాశీబుగ్గ లో ఓ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. పదిమంది చనిపోయారు. అక్కడ గుడి కట్టింది ఓ సామాన్య భక్తుడు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రతి ఒక్కరికి తిరుమల మాదిరిగా దర్శనం కల్పించాలన్న లక్ష్యంతో నిర్మించారు. కానీ ఈ ఘటన జరిగిన తర్వాత సదరు ఆలయ వ్యవస్థాపకుడు పై కేసు పెట్టాలని ఒత్తిడి పెరిగింది. అరెస్టు చేయాలన్న డిమాండ్ వచ్చింది. కానీ అందుకు అంగీకరించలేదు లోకేష్. అది సహేతుకం కాదని తేల్చేశారు. ఇటువంటి ప్రైవేటు దేవాల యాల విషయంలో ఒక వ్యవస్థను తేవాలని మాత్రమే చూశారు. సొంత పార్టీతోపాటు ప్రత్యర్థి పార్టీల ఒత్తిడికి ఎంత మాత్రం తలవంచలేదు లోకేష్.ఏపీకి చెందిన భక్తులు తమిళనాడులోని ఆలయాల సందర్శనకు వెళ్లారు. ప్రత్యేక బస్సులు వెళ్లారు. అక్కడి అల్లరి మూకాలతో పాటు ఆటో డ్రైవర్లు అడ్డగించారు. అల్లరి చేసే ప్రయత్నం చేశారు. ఆ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి వచ్చింది. ఇదో ప్రాంతీయ సమస్యగా మారుతుందని భావించారు లోకేష్. నేరుగా తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ తో సంప్రదించారు. జరిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ రాష్ట్రాల మధ్య సమస్యగా మార్చవద్దని విజ్ఞప్తి చేశారు. ఉదయనిది స్టాలిన్ దీనికి సానుకూలంగా స్పందించారు. బస్సులో వెళ్ళిన ఏపీ భక్తులతో పాటు పర్యాటకులకు భద్రత కల్పించారు. ఈ రెండు ఘటనలు లోకేష్ భావి నాయకుడిగా ఊహించడానికి ఎంత మాత్రం తక్కువ కాదు అని తేలిపోయింది. ప్రజలకు పాలన అందించడం అంటే కేవలం హోదా అనుభవించడం కాదు. వారి కష్టసుఖాల్లో.. సుఖ దుఃఖాల్లో ఉండడం అని నిరూపించారు నారా లోకేష్. నిజంగా ఇది అభినందనీయమే. ఏపీకి ఒక భావి నాయకుడు లోకేష్ రూపంలో దొరికినట్టే.

# చంద్రబాబు సమిట్ కోసం పరుగులు


**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 5:** ఏపీ సీఎం చంద్రబాబు కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. ఏడుపదుల వయసులో కూడా.. ఆయన కష్టపడుతున్న తీరు అభినందనీయమే. ప్రస్తుతం ఆయన లండన్ పర్యటనలో ఉన్నారు. ఆయన సతీమణి భువనేశ్వరికి అత్యుత్తమ అవార్డులు వచ్చాయి. ఆ అవార్డుల స్వీకరణకు గాను ఆయన సతీమణితో కలిసి లండన్ వెళ్లారు. అదే సమయాన్ని చంద్రబాబు సద్వినియోగం చేసుకుంటు న్నారు. వచ్చే నెలలో విశాఖ వేదికగా జరగనున్న పెట్టు బడుల సదస్సుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను స్వాగతి స్తున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థలను ఆహ్వానిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు గత కొద్ది రోజు లుగా చేస్తున్న పెట్టుబడుల ప్రయత్నాలపై ఏపీవ్యాప్తంగా సంతృప్తి కనిపిస్తోంది. ప్రస్తుతం లండన్ పర్యటన కూడా ప్రతిష్టాత్మకంగా మారింది.ఏపీలో కూటమ అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతోంది. నాలుగో సారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించారు. అది మొదలు ఆయన ఈ రాష్ట్రానికి ఏదో చేయాలన్న తలంపుతోనే ఉన్నారు. అందుకు తగ్గట్టుగా ప్రయత్నాలు



చేస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు పలుమార్లు విదేశీ పర్య టనలకు వెళ్లారు. దావోస్ లో పెట్టుబడుల సదస్సు మొదలు మొన్నటి సింగపూర్ పర్యటన వరకు ప్రతిదీ రాష్ట్రం కోసమే. అయితే లండన్ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఆహ్వానించాలని భావించారు. ఇంతలోనే ఆయన సతీమణి భువనేశ్వరికి ప్రతిష్టాత్మకంగా రెండు అవార్డులు లభించాయి. ఒకవైపు వ్యక్తిగత పర్యటన సాగిస్తూనే రాష్ట్రానికి పెట్టుబడుల అన్వేషణ కోసం చంద్ర బాబు ప్రస్తుతం లండన్ లో బిజీగా ఉన్నారు. విశాఖలో ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు పెట్టుబడుల సదస్సు జరగనుంది. దాదాపు పదిలక్షల కోట్ల పెట్టుబ డులు వస్తాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొన్ని రకాల ఒప్పందాలు జరిగాయి. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. అమెరికా వెలుపల, ఆసియా ఖండంలో అతిపెద్ద డేటా సెంటర్ ఇది. దానితోపాటు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు సైతం వచ్చాయి. అయితే పది లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఉద్యోగాల విషయంలో ఉత్తరాది రాష్ట్రాల వారు కూడా ఉంటారు. కానీ అన్నింటికీ మించి ఈ రాష్ట్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూర్తుంది. ఆపై మౌలిక వసతుల కల్పనలో భాగంగా రియల్ ఎస్టేట్ కు ఎనలేని ప్రాధాన్యము లభిస్తుంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఏ సమావేశం జరిగిన ఏపీ గురించి చర్చ జరుగుతోంది. తద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తే రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకునే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి అదే అవసరం కూడా. చంద్రబాబు ఆశపడుతోంది అదే.

# జనంలోకి జగన్


**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 5:** సాధారణంగా జగన్ పర్యటన అంటేనే చాలా రకాల సీన్లు క్రియేట్ అవుతాయి. మొన్న ఆ మధ్యన ఆయన విజయవాడ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు. ఆ సమయంలో జగన్ మామయ్య.. అంటూ ఓ చిన్నారి గుక్క తిప్పుకోకుండా ఏడుస్తూ ఉంటుంది. చివరకు జగన్ ఎత్తుకొని ముద్దు పెట్టేసరికి సైలెంట్ అవుతుంది. అయితే తరువాత ఆ చిన్నారి గురించి అసలు నిజం తెలిసేసరికి అవాక్కు కావడం జనం వంతు అవుతుంది. అదంతా ఐప్యాక్ ఏర్పాట్లు అని తెలిసిపోయింది. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి రేపటి పర్యటనపై అందరి అంచనాలు ఉన్నాయి.చంటి సినిమాలో మీనా పాత్ర గురించి తెలుసు కదా? ఆమె ఇంటి నుంచి బయటకు వెళితే ఊర్లో ఉన్న పురుషులు



కిందకు తలదించుకోవాల్సిందే. ఆ స్థాయిలో జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని చెప్పలేం కానీ.. జగన్ జనాల్లోకి వస్తే ఐప్యాక్ టీం రంగంలోకి దిగాల్సిందే. ఐప్యాక్ మనుషులు రంగంలోకి దిగుతారు. ఎవరి పాత్రల్లో వారు లీనం అవుతారు. అయితే 2014 నుంచి 2019 వరకు ఐప్యాక్ నటనలు వర్కౌట్ అయ్యాయి. 2019 నుంచి 2024 మధ్య అంతా బాగున్నట్టే కనిపించాయి. కానీ 2024 నుంచి వారు చేసిన ప్రతి ప్రయత్నం వికటిస్తూనే ఉంది. అయితే జగన్ హాజరైన ప్రతి చోటా ఐపాక్ టీం అదే జనాలతో మమేకం అయిపోతుంది.అయితే ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే కాదు. గతంలో లోకేష్ తో కూడా ఈ ఐపాక్ టీం పనిచేసింది. ఆయన గురించి విస్తృతంగా ప్రచారం చేసింది. అయితే అది సానుకూలంగా కాదు. వ్యతిరేకంగానే ప్రచారం చేసింది. లోకేష్ పాదయాత్ర చేసిన సమయంలో వేలాదిమంది ఐప్యాక్ ప్రతినిధులు వ్యతిరేక ప్రచారానికి దిగారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు. అదే సమయంలో జగన్ సిద్ధం సభలను సైతం జాకీలతో పెట్టి లేపే ప్రయత్నం చేశారు. అది కూడా ప్రజల్లోకి వెళ్లలేదు. అధికారంలో ఉన్నప్పుడు అలా ఉంటే.. ఓటమి ఎదురయ్యేసరికి జగన్ చేసే ప్రతి ప్రయత్నం వికటిస్తూ వస్తోంది. ఐప్యాక్ చర్యలు ఇట్టే తెలిసిపోతున్నాయి. అయితే ఈరోజు తుఫాన్ బాధితుల పరామర్శకు వస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. కృష్ణాజిల్లాలో తుఫాన్ బాధితులను పరామర్శించనున్నారు. దీంతో ఐపాక్ పెర్ఫార్మెన్స్ ఎలా ఉంటుందోనన్న టాక్ నడుస్తోంది. చూడాలి వారి ప్రయత్నాలు ఎలా ఉంటాయో..?

# ఫోటో షూట్లు చేయడానికే జగన్ పర్యటన: దేవినేని

**విజయవాడ, సూర్య వాస్తవం, నవంబర్ 5:** రైతు పరామర్శ పేరుతో జగన్ రెడ్డి డీజేలు పెట్టి పార్టీ జెండాలతో ఊరేగటానికే వచ్చాడు. రైతు కష్టంలో ఉన్నప్పుడు నేషనల్ హైవేపై టెంట్లు వేసుకుని రెడ్ కార్పెట్ మీద ఫొటోషూట్లు చేశాడని టీడీపీ నేత దేవినేని ఉమా విమర్శించారు. మొంథా తుఫాను సమయంలో రైతుల కష్టసమయంలో చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. జగన్ మాత్రం ప్యాలెస్లో పడుకున్నాడు. పంటల భీమా కూడా ఇవ్వలేదని జగన్ నిర్వాకాన్ని కేంద్ర మంత్రి పార్లమెంట్లో ఎండగట్టారు. జగన్ హయాంలో 60 లక్షల ఎకరాల్లో వేల కోట్ల పంట నష్టం, కానీ పరిహారం లేదు ? అబద్ధాలే ఎక్కువని అన్నారు. ప్రతిపక్షంలో చంద్రబాబు గారు నేలపై కూర్చుని నీ మెడలు వంచి రైతుల కోసం 590 కోట్ల బీమా ప్రీమియం చెల్లించేలా చేశారు. కేంద్రం ఇచ్చిన ?3,600 కోట్లు కూడా రైతుల ఖాతాల్లో జమ చేయలేని నిర్వాహకం జగన్ది. 2024?25లో కూటమి ప్రభుత్వం 7.65 లక్షల మంది రైతుల వద్ద నుంచి ?12,857 కోట్లకు దాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో ఖాతాల్లో జమ చేసింది. 'అన్నదాత సుఖీభవ' కింద ?3,174 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. త్వరలో రెండో విడత నిధులు రానున్నాయి. ఉల్లి, పొగాకు, కోకో, మామిడి, టమాట రైతులను కష్టకాలంలో ఆదుకున్న ఘనత చంద్రబాబుది. జగన్ పాలనలో పోర్టల్లో కూడా తప్పుడు కోతలు, తప్పుడు డేటా. నేడు వచ్చి రైతు పరామర్శ పేరుతో కబుర్లు చెబుతున్నాడు. ఐదేళ్ల వైసీపీ హయాంలో 9 విపత్తులు, ?20 వేల కోట్ల నష్టం. కానీ రైతుల వద్దకు వెళ్లలేదు, అబద్ధాలతో కాలం గడిపాడు. జగన్ రైతులకు బకాయిగా పెట్టిన ?1,700 కోట్ల ధాన్యం డబ్బు కూటమి ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. ధాన్యం డబ్బుల్లో కక్కుర్తి పడి గద్దం గ్యాంగ్తో ప్యాలెస్కు జగన్ తరలించాడు . అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కూటమి ప్రభుత్వం ?6,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసిందని అన్నారు.



# బడుగు, బలహీన, మైనార్టీలకు అండగా కాంగ్రెస్

● రాయచోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్

**రాయచోటి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** దేశంలోని ఏ రాష్ట్రంలో నైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చేది ఒక జాతీయ కాంగ్రెస్ పార్టీ నేనని రాయచోటి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి మైనార్టీలు ఉండగా నిలిపేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికు వారు కృతజ్ఞతభి వందనములు తెలిపారు. అన్ని రాష్ట్రాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సమైక్యంగా నిలిచి రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చాలని ఈ




సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం తక్కువగా ఉన్నప్పటికీ బడుగు బలహీన మైనార్టీ లకు అధిక ప్రార్ధన చేస్తుంది అని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో, కాంగ్రెస్ పాలనలో స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించార ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఏఐసిసి పిలుపునిచ్చిన నినాదం 'ఓట్ చోర్– గద్ది చఛోడ్' అని చెప్పారు. 'ఓట్ చోర్– గద్ది ఛోడ్'కార్యక్రమంతో 5కోట్ల సంతకాల సేకరణ పూర్తి అయిందని దీంతో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ రాజకీయ మైలేజ్ మరింత పెరిగిందని,మంచి పేరు వచ్చిందని అన్నారు. రేపు జరగబోయే బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు అమీర్,జిల్లా సెక్రెటరీ ఖాదర్, చిన్నమండెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షబ్బీర్ అలీ ఖాన్ లు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించిన కలెక్టర్








**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 5:** చిట్వేల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను అంచనా వ్యయం రూ.165 లక్షలతో నిర్మించిన భవనాన్ని రైల్వే కోడూరు శాసన సభ్యులు అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ ముక్కా రూపానంద రెడ్డి లతో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ గారు మాట్లాడుతూ.. చిట్వేలు ప్రాంత ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడానికి ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. చిట్వేలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, వైద్యులు, సిబ్బంది, నర్సులు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది తమ విధులను నిరంతరం నిర్వర్తిస్తూ, ప్రజలకు తక్షణ వైద్యసేవలు అందించే విధంగా ఏర్పాట్లు చేయబడ్డాయని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు, సంతానోత్పత్తి సేవలు, సాధారణ రోగ నిర్ధారణ మరియు చికిత్స వంటి అన్ని రకాల సదుపాయాలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి గ్రామం, ప్రతి మండలానికి సమీపంలో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు మరియు డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధతో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆధునిక ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆరోగ్య రంగంపై పెట్టుబడులు పెంచుతూ, గ్రామీణ ప్రజలు నాణ్యమైన వైద్యసేవలు పొందేలా కృషి చేస్తోందని చెప్పారు. చిట్వేలు లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాపనతో ఈ ప్రాంత ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందని, ప్రజలు ఈ కేంద్రాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అలాగే వైద్యులు మరియు సిబ్బంది తమ విధుల్లో నిబద్ధతతో వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఎటువంటి లోటు రాకుండా చూడాలని సూచించారు. ప్రజల సహకారంతో ఈ కేంద్రం ఆదర్శప్రాయంగా మారేలా కృషి చేయాలని కోరారు.అనంతరం రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్,కడప అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ ముక్కా రూపానంద రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ సర్పంచు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు కూడా నోచుకోని శిశు సంక్షేమ శాఖ కార్యాలయం

## ఇంత నిర్లక్ష్యమా అంటున్న అన్నమయ్య జిల్లా ప్రజలు

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 5:** అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పట్టణంలో గల మహిళాశిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి కనీసం బోర్డు కూడా లేక పోవడంతో అక్కడ చూసే ప్రజలు ఇదేమి జిల్లా కార్యాలయం అంటూ ఆరోపిస్తున్నారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి రాయచోటి కేంద్రంలో చాలా కార్యాలయాలకు మాత్రమే తప్ప జిల్లా అధికారులు ప్రధాన కార్యాలయాలకు బోర్డులు చూడకపోవడంతో పలువులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు అంతే కాకుండా కొన్ని కార్యాలయాల్లో పనిచేసే జిల్లా స్థాయి అధికారులు కూడాచోటే నివాసం ఉండాలన్న నిబంధనలను గాలికి వదిలేసి కనీసం కార్యాలయాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఏమిటి అంటూ పలువురు విమర్శిస్తున్నారు. ప్రధాన కార్యాలయాలకు చూపించే సూచిక బోర్డులు కూడా చిరిగిపోయి ఉన్న పట్టించుకున్న వారే లేరని ఆరోపిస్తున్నారు. శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై కార్యాలయ సిబ్బంది వినోద్ కుమార్ వివరణకోరగా త్వరలోనే కార్యాలయం మార్చేస్తామని ఇంతలో దానికి బోర్డు ఏం అవసరంలే అని పెట్టలేదు అని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లాఅధికారులు చొరవ తీసుకొని ప్రధాన కార్యాలయాలకు సూచిక బోర్డు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత లేకపోలేదు.





# 41 రెవెన్యూ సమస్యల పరిష్కారం : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 5:** అన్నమయ్య జిల్లాలో బుధవారం మూడు మండలాలలో నిర్వహించిన రెవెన్యూ క్యాంపుల ద్వారా అందిన మొత్తం 68 సమస్యలకు గాను 41 రెవెన్యూ సమస్యలను పరిష్కరించినట్లుగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు కేవీ పల్లి తంబళ్లపల్లి నందలూరు మండలాలలో రెవెన్యూ క్యాంపులను నిర్వహించినట్లుగా పేర్కొన్నారు. నందలూరు మండలంలో అందిన 27 రెవెన్యూ సమస్యలకు గాను 18 పరిష్కరించబడ్డాయని తంబళ్లపల్లి లో అందిన 14 సమస్యలకు గాను 03 పరిష్కరించబడ్డాయని త్వరలో పరిష్కరించబడతాయని, కేవీ పల్లి మండలంలో అందిన 27 సమస్యలకు గాను 20 పరిష్కరించబడ్డాయని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలను అతి త్వరలో పరిష్కరించనున్నట్లుగా పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంతో పాటు రెవెన్యూ సర్వీసులు కూడా రెవెన్యూ శాఖ అందించడం జరిగిందని పేర్కొన్నారు. కేవీ పల్లి మండలంలో 66 సర్వీసులను అందించడం జరిగిందని, నందలూరు మండలంలో 7 సర్వీసులు అందించడం జరిగిందని, తంబళ్లపల్లి మండలంలో 107 సర్వీసులు అందించడం జరిగిందని పేర్కొన్నారు.






## ఘనంగా గురు నానక్ జయంతి



**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** గుత్తి పట్టణంలో సిక్కు మత స్థాపకుడు గురు నానక్ 556వ జయంతి.. పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గురునానక్ చిత్ర పటానికి కో శాధికారి జెన్నే కుల్లాయిబాబు,అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ పూల మాల వేసి నివాళులర్పిం చారు.వక్తలు మాట్లాడుతూ గు రు నానక్ జయంతి మొదటి సి క్కు గురువు గురు నానక్ పుట్టిన రోజును ఒక పండుగ గా జరుపు కునే రోజు.ఈ పండుగను గురు నానక్ ప్ర కాష్ ఉత్సవ్, గురునానక్ దేవ్ జీ గుర్పు రబ్ అని కూ డా పిలుస్తారు.అత్యంత ఉన్నతమైన గురువులలో ఒకరైన గురు నా నక్ దేవ్ సిక్కు మత స్థాపకుడు. సిక్కు మతంలో ఎక్కువగా జరుపుకొనే ఉత్సవాలు పదిమంది గురువుల వార్షికోత్సవాలకు సంబంధించినవి. ఈ గురువులు సిక్కుల నమ్మకాలనురూ పొందించదానికి ముఖ్య కారకులు. సిక్కు మత స్థాపకుడైన గురు నానక్ 14 69లో కార్తీక పౌర్ణమి రోజున జన్మించారు. ప్రతి సంవత్సరము ఇదే రోజున ప్రపంచ మంతటా ప్రార్ధనలతో ఈ పర్వదినమును వేడు కగా జరుపుకుంటారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు,వైస్ ప్రెసిడెంట్ షైక్షావలి, నారాయణరెడ్డి, గోవిందప్ప, నారాయణశెట్టి, లక్ష్మినారాయణరెడ్డి, శామ్యూల్, మద్దులేటి,హస్సన్ అహమ్మద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## కెపాసిటీ బిల్డింగ్‌పై శిక్షణ




**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** గుత్తి పట్టణం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు మున్సిపల్ కమిషనర్ బి.జ బ్బార్ మియా ఆధ్వర్యంలో గుత్తి మున్సిపల్ ఆఫీసు యందు స్వచ్ఛ ఆంధ్ర టీము ద్వారా కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షన కార్యక్రమం జరిగి నది.ఈ శిక్షణలో మున్సిపల్ పారి శుధ్య కార్మికులకు తమ విధులు నిర్వహిస్తున్నప్పుడు తీసుకోవల సిన జాగ్రత్తలు,పై అధికారుల సూచనలు,పారిశుధ్య కార్మికులు ప్రభుత్వాలు,అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు సేవాభావంతో పనిచేసి మున్సిపాలిటికి మంచి పేరు తీసుకువచ్చి పట్టణ పరిశుభ్రతలో మున్సిపల్ కార్మికుల ప్రాధాన్యత వంటి వాటిపై శిక్షణ కార్యక్రమం జరిగిందని మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తె లియజేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్‌భాషా,శానిటేషన్‌సెక్రెటరీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్‌ని కలిసిన నాగేశ్వరరావు యాదవ్

**డోన్, సూర్య వాస్తవం, నవంబర్ 5:** కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు వై. నాగేశ్వరరావు యాదవ్ మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ని కలిశారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ సమస్యలపై చర్చ జరిగింది. నారా లోకేశ్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు.అదే విధంగా, వై. నాగేశ్వరరావు యాదవ్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక ఎమ్మెల్యే పళ్ళా శ్రీనివాస్ రావు ని కూడా కలిశారు. వై. నాగేశ్వరరావు యాదవ్ నారా లోకేశ్ మరియు పళ్ళా శ్రీనివాస్ రావు గారికి ధన్యవాదాలు తెలిపారు.



## ఎంపీపీ శేఖర్ రెడ్డి ఇంట పెళ్లి సందడి



**పెళ్లకూరు, సూర్యా వాస్తవం, నవంబర్ 5:** పెళ్లకూరు మండలం ఎంపీపీ శేఖర్ రెడ్డి ఇంట ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఆయన కుమార్తె పూజితకు జీవన్ రెడ్డితో నవంబర్ 7న శ్రీకాళహస్తి పట్టణంలో జరగబోయే వివాహానికి ముందు నిర్వహించిన నలుగు కార్యక్రమం బుధవారం నెలబల్లి గ్రామంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితోపాటు పలువురు వైఎస్సార్సీపీ నాయకులులి హాజరయ్యారు. పెండ్లి కుమార్తెకు ఆశీర్వచనాలు అందించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను రసవత్తరంగా మార్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేఖర్ రెడ్డి దంపతులు కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ కలను ఛిద్రం చేస్తున్న చంద్రబాబు

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం • యువజన విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6న కోటి సంతకాల సేకరణ
హాజరుకానున్న అనంత వెంకటరామిరెడ్డి, బైరెడ్డి సిద్దార్థ రెడ్డి • విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం
యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పిలుపు



**అనంతపురం టౌన్, సూర్య వాస్తవం, నవంబర్ 5 :** డాక్టర్ కావాలన్న పేదవాడి కలను చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సీపీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీన (నేడు) అనంతపురంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద యువజన విభాగం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి హాజరవుతారని తెలిపారు. యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్సహించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌కు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గతంలోనే ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ఓ వైపు సంక్షేమాన్ని అందిస్తూ మెడికల్ కళాశాల నిర్మాణానికి వైఎస్ జగన్ నడుంబిగించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అసలు మెడికల్ కళాశాలల నిర్మాణమే జరగలేదని దుష్ప్రచారం చేశారన్నారు. ఎవరైనా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లు మంజూరు చేయాలని కోరతారని, కానీ చంద్రబాబు మాత్రం వద్దని చెప్పిన ఘనుడని అన్నారు. గత ఎన్నికలకు ముందు ఎక్కడకు వెళ్లినా తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని, దేశంలోనే సీనియర్ నేతను.. సంపద సృష్టి ఎలా చేయాలో తెలిసని చంద్రబాబు ప్రచారం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు కూడా అరకొరగా సాగుతోందన్నారు. యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రూ.5 వేల కోట్లు ఖర్చు పెడితే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు పూర్తవుతాయని.. కానీ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పీపీపీ పద్ధతిలో చంద్రబాబు తన బినామీలు, అనుచరులకు మెడికల్ కళాశాలలను అప్పనంగా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అనంతపురంలో గురువారం చేపట్టే కోటి సంతకాల సేకరణలో విద్యార్థులు, యువత తరలివచ్చి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు హరి, సత్యరెడ్డి పాల్గొన్నారు.


## దత్త పాదుక క్షేత్రంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం





**పామిడి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** పామిడి పట్టణంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా బుధవారం మధ్యాహ్నం అనఘాత్రేయ దత్త పాదుకక్షేత్రంలో సామూహిక సత్యనారాయణస్వామివ్రతం ఆచరించారు. ప్రాతఃకాల సమయంలో దత్తత్రేయ, అనఘా దేవి, కార్యసిద్ధి ఆంజనేయ స్వామి నవగ్రహాలకు అభిషేక అర్చనలు పురోహితుడు అమరేంద్ర స్వామి నిర్వహించారు. భక్తులం దరికి కొండూరు ఆనంద్ రెడ్డి, చిన్న పాప వేమారెడ్డి అన్నదానం చేశారు. ఆలయ కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి కార్యక్రమం నిర్వహించారు.

## మన డబ్బులు.. మన లెక్కలు శిక్షణ కార్యక్రమం



**కణేకల్, సూర్య వాస్తవం, నవంబర్ 5:** మండల సమాఖ్యలో ఈ-నారీలకు వివోఏలకు మరియు సంఘ సభ్యు లకు మన డబ్బులు.. మన లెక్కలు అంశంపై ఒకరోజు శిక్షణ కార్య క్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కార్యదర్శి ఆధ్వర్యంలో ఏపీఎం ఆంజనేయులు గారు నిర్వహించారు మహిళా సంఘాలకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు నిరంతరం సభ్యుల పర్యవేక్షణలోనే జరగాలని ప్రతినెల జరిగిన లావాదేవీలను సంఘ సభ్యులు నేరుగా తెలుసు కునేలా యాప్ రూపొందించారని హాజరైన వారికి తెలియ జేయడం జరిగింది ప్రస్తుతం కనేకల్ మండలంలో 15 గ్రామైక్య సంఘాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ 15 గ్రామైఖ్య సంఘాలలో ఉన్న మహిళా సంఘాల సభ్యుల వివరాలు 100% పూర్తయి ఉండాలి సభ్యుల ఫేషియల్ గుర్తింపు జరగాలి పుస్తకాలు పూర్తిస్థాయిలో రాసి ఉండాలి అక్టోబర్ నెల వరకు సమావేశాలు సక్రమంగా నిర్వహించి ఉండాలి మొబైల్ బుక్ కీపింగ్ 2.%ూ%ద్వారా నమోదు చేసి ఉండాలి.సమావేశం నిర్వహించి సభ్యులందరూ హాజరయ్యేలా చూడాలి ఈ కార్యక్రమాన్ని వరుసగా అన్ని సంఘాలకు వ్యాప్తి చెందేలా అవగాహన కల్పించాలని హాజరైన ఈ నారీలకువీఓఏలకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా మన డబ్బులు మన లెక్కలు ఫార్మాట్స్ ను గురించి వివరించడం జరిగింది ప్రతి నెల జరుగు సంఘం యొక్క లావాదేవీలు సభ్యులకు సమావేశంలో వివరించాలని సంఘంలో ఉన్న ఐదు రకాల అప్పులను అదేవిధంగా చెల్లించిన పొదుపులను సంఘ సభ్యులకు తెలియజేయాలని ట్రైనింగ్లో వివరించడం జరిగింది సంఘంలో ఉన్న ఐదు రకాల అప్పులు అంతర్గత అప్పు బ్యాంకు అప్పు స్త్రీ నిధి సీడ్ క్యాపిటల్ అప్పు ఉన్నతి అప్పు సిఐఎఫ్ లేదా వివో నుండి తీసుకున్న అప్పు వివరాలు నమోదు చేయాలి కొత్త అప్పులు ఏమైనా ఉంటే వాటిని కూడా ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పడం జరిగింది అంతేకాకుండా సంఘ సభ్యులు ఆర్థిక లావా దేవీలను సంఘంలోని పదిమంది కూడా తెలుసుకునేలా చర్యలు తీసుకోవాలని. పూర్తిగా ఈనారీల బాధ్యతని వివోఏలు చూసుకోవాలని తెలిపారు ఈ సమావేశంలో ఉన్న ఈనారీలు అందరికీ కూడా ఆంద్రా యిడ్ మొబైల్ ఉండాలని అందరికీ తెలియజే యడం జరిగింది . ఫార్మేట్స్ కూడా వారికి ఇవ్వడం జరిగింది మండలములోని అన్నీ సంఘాలు మన డబ్బులు మన లెక్కలు అనే అంశంపై స్థానికంగా ఉన్న అధికారులు అందరికీ తెలియజేయాలని సూచన చేయడం జరిగింది ఇందులో సభ్యుల యొక్క అప్పుల వివరాలు ప్రతిరోజు ప్రతినెల చూసుకునే వెసులు బాటు ఉంది కనుక ఈనారీలు నిజమైన ఖచ్చితమైన వివ రాలు నమోదు చేసి మహిళా సంఘాలు విజయవంతంగా నడిచేలా చర్యలు తీసుకోవాలి తదనంతరం మన డబ్బులు మన లెక్కలు యాప్ గురించి వివరించడం జరిగింది ఈ రోజు జరిగిన శిక్షణ కార్యక్రమంలో 15 గ్రామీక సంఘాల వివోఏలు సీసీలు గోవింద్, హెున్నూర్ స్వామి ఎర్రిస్వామి చంద్రశేఖర్ తిప్పేస్వామి, తిమ్మారెడ్డితో పాటు ఏపిఎం ఆంజనేయులు మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వనజమ్మ నూర్జహా, అకౌంటెంట్ ఎర్రమ్మ పాల్గొన్నారు.



### మండల స్థాయి స్టాక్ గోడౌన్ తనిఖీ

**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 5:** కలకడలోని మండల స్థాయి స్టాకు గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్, స్టాక్ గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీలో మండల తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.




## కళాత్మక ప్రతిభతో మెరిసిన గైడ్ కెప్టెన్లు

• జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం, నవంబర్ 5:** పని అనుభవాన్ని ఆధారంగా చేసుకుని అత్యంత సృజనాత్మకంగా గైడ్ కెప్టెన్లు రూపొందించిన బోధనోపకరణాలు, కళాత్మక వస్తువులు, అలంకరణ సామాగ్రి అబ్బురపరిచేవిగా ఉన్నాయని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అన్నారు. రాయచోటిలోని డైట్ నందు బేసిక్ గైడ్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం వారి చేతుల్లో రూపుదిద్దుకున్న వివిధ రకాల బోధనోపకరణాలు, అలంకరణ సామగ్రిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ గైడ్ కెప్టెన్లు తమ పని అనుభవాన్ని కళాత్మక విద్యతో మిళితం చేసి రూపొందించిన ఈ వస్తువులు స్కౌట్ పాఠ్యాంశాలను బోధించుటలో కొత్తదనాన్ని తీసుకురావడమే కాకుండా, కఠిన మైన పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తా యన్నారు. స్కౌట్ విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, స్వీయఆత్మవిశ్వాసం, బృందభావన పెంపొందించడానికి ఈ విధమైన సృజనాత్మక ఆలోచనలు దోహద పడతాయన్నారు. స్కౌట్ విద్యార్థుల్లో పాఠాల పట్ల ఆసక్తి కలిగించేందుకు, బోధనను జీవితాంతం గుర్తుండేలచేసేందుకు గైడ్‌కెప్టెన్లు సృజనాత్మకతతో కూడిన పద్ధతులను ఉపయోగించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లీడర్ ఆఫ్ దికోర్స్ డాక్టర్ కస్తూరి సుధా కర్, అడ్వాన్స్ గైడ్‌కెప్టెన్లు సుజాత, 55మంది బేసిక్ గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి పూజలు




**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో గల గుత్తి కోటలో వెలసిన లక్ష్మీనరసిం హస్వామి ఆలయంలో ఈ రోజు భక్తులు భ క్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు నిర్వహించారు మొదట స్వామి వారి పూజలు చేసి కార్తీక మాసంలో దేవుని ధ్వజ స్తంభం ముందు దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. గుత్తి పట్టణంలోనే వందల సంఖ్యలో స్త్రీ లు పురుషులు స్వామివారిని ద ర్శించు కున్నారు అనంతరం వచ్చిన భక్తాదులకు 12 గంటల నుండి నాలుగు గంటల వరకు అ న్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్తీక పౌర్ణమి పూజలులో దేవు ని ప్రత్యేకంగా అలంకరించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## ఒక్క సంతకం భవిష్యత్ తరాలను మార్చే అవకాశం

• పూలేరులో వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 5:** గోరంట్ల మండలం లోని పూలేరు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మరియు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి విద్య, వైద్యంకు మొదటి ప్రాధాన్యతలో భాగంగా దాదాపు 17 మెడికల్ కళాశాలలు నిర్మించా రన్నారు, కూటమి ప్రభుత్వం అధికారలోకి వచ్చాక గత ప్రభుత్వ వైద్య కళాశాలలను పి పి పి విధానంలో ప్రైవేటికరణ చేయాలనే కుట్ర పన్నుతోందన్నారు, దానికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరణలో భాగంగా ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, పులేరు పంచాయతీ కన్వీనర్ ప్రతాప్ సింగ్, ఆర్టీఐ వింగ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి,మాజీ డీలర్ క్రిష్టప్ప, మిలట్రీ బాషా, మండల కన్వీనర్ వెంకటేష్, కన్వీనర్ లక్ష్మీనారాయణ రెడ్డి, రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, ఖలందర్ సాబ్, రంగన్న, పూలభాష, ఈ వెంకటేశు, మిలట్రీ భాష బోర్ వెల్ ఈశ్వర్, వెంకటేష్ వార్డు మెంబర్ వి.వెంకటేష్ వార్డ్ మెంబర్ ఎస్ .వెంకటేష్ వి.వెంకటేష్ ఆటోశివ, బి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



Truth of News RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in




# 300 కోట్లతో జల్ జీవన్ మిషన్

## ఆరు మండలాలకు తాగునీటి అందిస్తాం - రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** 300 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గంలోని 6 మండలాలకు తాగునీటిని అందిస్తామని రాష్ట్ర రవాణా క్రీడ యువజనశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కస్తూరి రాజు గారి పల్లె పంచాయతీ దేవలంపల్లిలో మాజీ డిసిసిబి చైర్మన్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా తెదేపా కార్యకర్తలు నాయకులు మంత్రికి క్రేన్ సహాయంతో గజమాలవేసి ఊరేగింపుగా తీసుకొని వచ్చి చాగల గుట్టపల్లిలో వెలసిన గంగమ్మ ఆలయంలో అమ్మ వారికి, దేవలంపల్లె లో కొలువై ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో చెన్నకేశవస్వామికి పూజలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రూ.300కోట్లతో జల్జీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీటిని అందించేందుకు ఈనెల 11,12 తేదీల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా చిన్న మండెంలో శంకుస్థాపన కార్యక్రమం చేపడతామన్నారు. 2027 సంవత్సరం నాటికి రాష్ట్రంలో రాయచోటి నియోజకవర్గాన్ని జల్జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్య ఎప్పటికీ తలెత్తుకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో మొదటిసారిగా రాయచోటి నియోజకవర్గానికి జల్జీవన్ పథకం తీసుకొస్తున్నామన్నారు. తద్వారా నియోజకవర్గంలోని 854 గ్రామాలకు గానూ శాశ్వతంగా 300 ట్యాంకులను ఏర్పాటుచేసి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం శ్రీకారం చూపుతానన్నారు.అలాగే రోళ్లమడుగు నీటిని 50 గ్రామాలకు తాగునీరును అందిస్తామన్నారు. వైకాపా ప్రభుత్వంలో వెలిగల్లు నీరు అందించేందుకు కాలవలు సక్రమంగా లేవన్నారు. ప్రస్తుతం రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాల్లోని అన్ని చెరువులకు వెలిగల్లు నీటిని కుడికాలవ మరమ్మతులు చేయించి నీరు వచ్చేలా చేస్తానన్నారు.మొత్తం రాయచోటి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీటి వసతి కల్పించి సస్యశ్యామలంగా చేస్తానన్నారు. ప్రస్తుతం రూ 400 కోట్లతో శ్రీనివాసపురం మండిపల్లి నాగిరెడ్డి రిజర్వాయర్ కు టెండర్లు పిలిచారనీ దాని ద్వారా 25 వేల ఎకరాలకు సాగు అవుతుందన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో రిజర్వాయర్ పనులకు టెండర్లు వేస్తున్నారన్నారు కూటమి ప్రభుత్వం ఏ పని మొదలుపెట్టిన పూర్తిస్థాయిలో అభివృద్ధి పదంగా నడిపిచ్చి ప్రతి పని పూర్తి చేసేందుకు కృషి చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 16 నెలలకే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 175 నియోజకవర్గాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చెప్పిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు. కొన్ని రాష్ట్రాల్లో పింఛన్ రూ రెండు వందలు ఇస్తుంటే మన రాష్ట్రంలో రూ 4000 నుంచి రూ 25000 వరకు పింఛన్ పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు. ఈ పింఛన్ పంపిణీ చేస్తుండడంతో పెన్షన్ దారుల మొహంలో ఆనందం చూస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అమలు చేశామన్నారు. 64 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. అనంతరం లకిరెడ్డిపల్లి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పోల్ రెడ్డి సుబ్బారెడ్డి అనుచరులు దాదాపు 100 కుటుంబాలు మంత్రి సమక్షంలో తెదేపా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మదన్మోహన్ రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ ఎర్రగుల్ల పెద్ద రెడ్డి యాదవ్ కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష మార్కెట్ కమిటీ చైర్మన్ లు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి షఫీ నాయక్ సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవేంద్రారెడ్డి మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి మండల మైనారిటీ యువనాయకుడు షేక్ ఆరిఫ్ మాజీ ఎంపీటీసీ రాజేంద్రరెడ్డి యాగంటి పాపయ్య దండే శ్రీనివాసులు యలమకూరి విజయ బాస్కర్ వాసుదేవుడు సిద్దక వెంకట్రాంరెడ్డి తెదేపా నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి భజన మందిరం ప్రారంభోత్సవం

**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 5:** గోరంట్ల పట్టణంలోని పెన్షనర్స్ భవనం వద్ద దాతల సహాయం తో శ్రీ సత్యసాయి బాబా భజన మండలి సభ్యుల ఆధ్వర్యం లో నూతనంగా నిర్మించిన శ్రీ సాయి సదనం (భజన మందిరం) ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా సత్యసాయి బాబా చిత్ర పటానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సత్య సాయి భజన మండలి జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ సామాజిక సేవకులు వెంకట శివారెడ్డి దంపతులు ఘనంగా సత్కరించారు, అలాగే గత ప్రభుత్వంలో మంత్రిగా భజన మందిరం ఏర్పాటుకు స్థలం కేటాయించడంతో అద్భుతమైన భజన మందిరం నిర్మించడం జరిగిందని గుర్తుచేశారు. పాటూరి శంకర్ రెడ్డి, పెనుకొండ ఎంపీపీ గీతా రామ్మోహన్‌రెడ్డి, రంగారెడ్డి, తులసికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనుల పరిశీలన

### చిత్రావతి బ్రిడ్జి వద్ద వీధిలైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### హారతి ఘాట్ వద్ద చిత్రావతి నదిలో కార్తీక దీపాలను వెలిగించిన ఎమ్మెల్యే



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తోపాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డిఓ సువర్ణ బుధవారం సాయంత్రం పరిశీలించారు. చిత్రావతి రోడ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు హారతి ఘాటు వద్ద నిర్మాణమవుతున్న పనులను పరిశీలించారు. చిత్రావతి నదీ



పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులను, జై లుక్కాస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పుడా చిల్డ్రన్ పార్కులో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ ,ఎమ్మెల్యే, మాజీ మంత్రి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అక్కడి నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద నూతనంగా కూరగాయల సంత మార్కెట్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. అనంతరం చిత్రావతి బ్రిడ్జి వద్ద నూతన వీధిలైట్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు,అంతకుముందు హారతి ఘాటు వద్ద ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కార్తిక పౌర్ణమి పండుగ సందర్భంగా చిత్రావతి నదిలో దీపాలను వెలిగించి నదిలోకి వదిలారు. జిల్లా కలెక్టర్ ,ఎమ్మెల్యే ,మాజీ మంత్రి వెంట పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ డిఎస్పి విజయ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ నరసింహ మూర్తి , సీఐ శివాంజనేయులు టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు సామకోటి ఆదినారాయణ గంగాధర్ నాయుడు, కృష్ణ, సురేష్ చౌదరి కృష్ణ ప్రసాద్ , వాసు, దేవనాద్ రెడ్డి శామీర్ ,తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి పూజలు

**నాయుడుపేట, సూర్య వాస్తవం, నవంబర్ 5:** కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నాయుడుపేట మండలంలోని విన్నమాల గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కాళహస్తీశ్వర జ్ఞాన ప్రసన్నాంబ దేవాలయంలో నాయుడుపేట మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం,రాజేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు పంచామృతాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు స్వామివారికి పూజలు చేసి అత్తికాయల సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి దంపతులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.అలాగే ఆలయ కమిటీ కార్యదర్శి వేణుంబాక విజయ శేఖర్ రెడ్డి,శ్రీలత దంపతులు స్వామి,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు వారిని ఆశీర్వదించి,తీర్ధ ప్రసాధాలు అందజేశారు.ఈ సందర్భంగా అత్తికాయల సుబ్రహ్మణ్యం దంపతులు,వేణుంబాక విజయ శేఖర్ రెడ్డి దంపతులు ఉభయ దాతలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అత్తికాయల ధనుంజయ,టిడిపి నాయకులు విన్నమాల మధురెడ్డి, విశ్రాంత ఉద్యోగులు శ్యామ్‌సన్ శ్రీనివాసులు,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.



# ధనధాన్య కృషి యోజనపై ప్రణాళిక రూపొందించాలి

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి, సూర్య వాస్తవం, నవంబర్ 5:** జిల్లాలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన ద్వారా దీర్ఘకాలిక లక్ష్యాలు - ప్రయోజనాలపై జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు, బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో... ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన పథకంపై లక్ష్యాలను నిర్దేశించుకుని దీర్ఘకాలంగా వాటిని అమలుపరచడంపై జిల్లా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడంపై వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇరిగేషన్, ఇండస్ట్రీస్, స్కిల్ డెవలప్మెంట్, బ్యాంకింగ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి మరియు ఆహార భద్రత సాధనను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధనధాన్య కృష్టి యోజన పథకానికి సంబంధించి జిల్లా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. ఇందులో 6 ముఖ్య లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలన్నారు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంబీ పంట వైవిధ్యీకరణ మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంబీ పంటకోత తర్వాత నిల్వ సామర్థ్యాన్ని పెంచడంబీ నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంబీ ప్రధాన మంత్రి ధన్-ధన్య కృషి యోజన (పిఎం-డి డి కే వై) పథకం యొక్క స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు ఎక్కువ ప్రాప్యతను కల్పించడంబీ మెరుగైన పాలన %డ% సేవా బట్వాడా మరియు అందుబాటులో ఉన్న వనరులను ఉత్తమంగా ఉపయోగించు కుంటూ జిల్లాలో రైతుల ఆదాయం పెంపు అయ్యేలా ప్రణాళిక ఉండాలన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతుల విస్తరణ, ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, మార్కెటింగ్‌లో సులభతరం, గ్రామీణ ఉపాధి సృష్టి ఈ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు అన్నారు. ఇందులో భాగంగా... రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికాలపై శిక్షణ, అధిక దిగుబడి విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగుమందుల సమగ్ర సరఫరా, నీటి వనరుల వినియోగం, మైక్రో ఇరిగేషన్ ప్రోత్సాహకాలు, వ్యవసాయ యంత్రాల సబ్సిడీ అందజేత, పంటల బీమా మరియు పంట నష్టం పరిహారంలో వేగవంతమైన సేవలు, రైతు ఉత్పత్తులకు మార్కెట్ లింకేజ్, నిల్వ/గోదాం సదుపాయాల విస్తరణ, పంటల ప్రాసెసింగ్ యూనిట్ల ప్రోత్సాహం ద్వారా విలువ వృద్ధి పెంచేలా లక్ష్యంగా పని చేయాలన్నారు. జిల్లాలోని రైతులందరూ ఈ పథకం ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని, వ్యవసాయ రంగం మరింత బలోపేతం కావాలని, ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు, ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, మత్స్య శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, భూగర్భ శాఖ అధికారి రాజశేఖర్, పశుసంవర్ధక అధికారి శుభదాసు, ఇరిగేషన్ అధికారి గురుమూర్తి, సెరికల్చర్ అధికారి శోభారాణి, జిల్లా సహకార అధికారి క్రిష్ణా నాయక్, ఎల్డీఎం రమణకుమార్, పరిశ్రమల శాఖ అధికారి నాగరాజు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బాలిక ఆత్మహత్య

**రామచంద్రపురం, సూర్య వాస్తవం, నవంబర్ 5:** రామచంద్రపురం పట్టణంలో భాష్యం స్కూల్లో 5వ తరగతి చదువుతున్న చిర్రహాని రంజిత బాలిక (10) ఉరి వేసుకొని చనిపోయిందని సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. సిర్ర రంజిత, ఇంటిలోనే చున్నీతో హ్యాంగింగ్ చేసుకుంది. మృతురాలు ఓ ప్రైవేట్ స్కూల్లో ఐదవ తరగతి స్ చదువుతుంది. తల్లి సునీత రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో నర్స్‌గా పని చేస్తుంది. బాలిక మృతిపై కేసును అన్నికోణాల్లో విచారిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

# ఉపాధి నుంచి సుస్థిర అభివృద్ధి దిశగా..!



## కృత్రిమ మేధస్సుతో గ్రామీణ భారత రూపాంతరం

**అనంతపురం, సూర్య వాస్తవం, నవంబం 5:** గ్రామీణ భారతదేశంలో పేదరిక నిర్మూలనకు ఉపాధి హామీకి ఆధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో విప్లవాత్మక సాంకేతిక మార్పులు ఆవశ్యకత ఏర్పడింది. 2005లో ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు కృత్రిమ మేధస్సు డేటా విశ్లేషణ సాంకేతికతను ఉపయోగించి చెల్లింపుల ఆలస్యం, వేతనాల క్షీణత పర్యవేక్షణలో లోపాల వంటి సమస్యలను పరిష్కరించడానికి ముందడుగు వేసింది. దేశ గ్రామీణ జనాభాలో సుమారు 30శాతం మందికి సంవత్సరానికి 100 రోజుల వేతన ఉపాధి హామీ ఇవ్వడమే దీని ప్రధాన లక్ష్యం. 2024 సంస్కరణల కేంద్ర బిందువుగా కృత్రిమ మేధస్సు వినియోగం ఇంకా కొన్ని రాష్ట్రాలలో నత్తనడక వేస్తున్నది. ఏఐ ఆధారిత పద్ధతులు ఉద్యోగ అవసరాలను ముందుగా అంచనా వేసి, వనరుల కేటాయింపును సద్వినియోగం చేసుకోవడంలో అలాగే ప్రాజెక్టుల పురోగతిని ప్రత్యక్షంగా పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఏఐ సాధనాలు ప్రాంతాల వారీగా ఉపాధి అవసరాలను ముందుగానే అంచనా వేయడం ద్వారా సమయోచితంగా ఉద్యోగ కేటాయింపులు జరిగేలా చేస్తాయి కానీ ఈ సాంకేతికను ఉపయోగించుకోవడానికి స్థానిక సంస్థలు గ్రామీణాభివృద్ధి సిద్ధంగా లేవు. ఈ సంస్కరణల్లో ప్రధానమైన సాంకేతిక ఆవిష్కరణ నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ . ఈ సిస్టమ్ జియో-ట్యాగింగ్ సాయంతో రోడ్లు, కాల్వలు, వరద రక్షణ నిర్మాణాలు వంటి ప్రాజెక్టులు నిర్దేశిత ప్రణాళిక ప్రకారం అమలవుతున్నాయా అని రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తుంది. ఇది నిధుల లీకేజీలను తగ్గించి, బాధ్యత నిర్ధారిస్తుంది. కొత్త డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా కార్మికులు 6మొబైల్ లేదా వెబ్ యాప్‌ల ద్వారా పని కోసం దరఖాస్తు చేయగలరు, కేటాయింపులను తెలుసుకోవచ్చు, వేతన చెల్లింపుల స్థితిని వెంటనే తనిఖీ చేయవచ్చు. అలాగే ప్రెడిక్టివ్ అనలిటిక్స్ ఆధారంగా వలస, వ్యవసాయ చక్రాలు, స్థానిక అవసరాలపై పాత డేటాను విశ్లేషించి, మట్టి సంరక్షణ, వనరుల పెంపకం, పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టుల వంటి పనులు సమాజ అవసరాలకు అనుగుణంగా రూపొందిస్తున్నారు. అలాగే కరకట్టల నిర్మాణం, చెరువుల్లో కుంటలు తలపిరులు వంకలు సూయిజ్ సప్లై ఛానెల్స్ మరమత్తులకు అలాగే నాలా వ్యవస్థను పటిష్టపరచడానికి డ్రోన్ వ్యవస్థను అనుసంధానం చేయాలి. ఈ ఏఐ ఆధారిత సాధనాలు ఇప్పటికే అమలులో ఉన్న డిజిటల్ చెల్లింపు విధానాలపై ఆధారపడి ఉన్నాయి, ఇవి నగదు లావాదేవీల లీకేజీలను గణనీయంగా తగ్గించాయి. అయితే, ఇంటర్నెట్ సదుపాయం లేని గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా సవాళ్లు ఉన్నాయి. అందుకే ప్రభుత్వం సంప్రదాయ పద్ధతులతో కలిపి హైబ్రిడ్ పద్ధతిని అనుసరిస్తోంది. నారెగ పథకంలో చాలా కాలంగా ఉన్న సమస్యలు చెల్లింపు ఆలస్యం, వేతనాల క్షీణత, పర్యవేక్షణ లోపం వంటివి 2024 సంస్కరణలతో తగ్గుముఖం పట్టాయి. వేతనాలను ద్రవ్యోల్బణంతో అనుసంధానించి, పని పూర్తయ్యిన 15 రోజుల్లో చెల్లింపులు జరిగేలా ఏఐ ఆధారిత పద్ధతులు అమలు చేస్తున్నారు. పథకం పరిధిని విస్తరించి, ప్రకృతి వనరుల నిర్వహణ మరియు నైపుణ్యాభివృద్ధికి అనువైన ప్రాజెక్టులను కూడా చేర్చారు. కనీసం ఒక మూడవ వంతు మంది మహిళల పాల్గొనడం తప్పనిసరిగా చేయడం ద్వారా లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు, సమాన పనికి సమాన వేతనం దక్కుతుంది. ఏఐ విశ్లేషణ ఆధారంగా వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఒడిశాలోని వలస ప్రభావిత బ్లాకులలో లబ్ధిదారులకు అదనపు వేతనాలు ఇవ్వడం వంటి కొత్త చర్యలు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. 2023-24 సంవత్సరానికి బడ్జెట్ 60,000 కోట్లు తగ్గిన, ప్రభుత్వం ఏఐ ఆధారిత ఆడిట్‌లు మరియు సోషల్ ఆడిట్‌ల ద్వారా పారదర్శకతను, ఖర్చు తగ్గింపును సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. నిపుణుల అంచనా ప్రకారం, ఈ సంస్కరణలు గ్రామీణ ఉపాధి సృష్టిని పెంచి, పట్టణ వలసలను తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచగలవు. అయితే అమలులో కొన్ని అడ్డంకులు కూడా ఉన్నాయి ం కార్యాలయం ఆలస్యం, సాంకేతికతను అంగీకరించడంలో ప్రతిఘటన, గ్రామీణ కార్మికులలో డిజిటల్ అక్షరాస్యత లోపం. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం స్థానిక పంచాయతీ సామర్థ్యాన్ని పెంచడం పై దృష్టి సారించింది. అలాగే స్వచ్ఛంద సంస్థలతో భాగస్వామ్యం ద్వారా కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. తమిళనాడులో ఈ సంస్కరణలు విజయవంతమయ్యాయి.ఏఐ ఆధారిత అమలు విధానం స్థానిక ఉపాధి అవసరాలు తీరడమే కాకుండా మౌలిక వసతుల అభివృద్ధి చేసింది. "ఏఐ ఆధారిత జాతీయ ఉపాధి హామీ పథకం కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదు, గ్రామీణ ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. భవిష్యత్తులో, 2030 నాటికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ ప్రాజెక్టులను సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో అనుసంధానం చేయడం ప్రభుత్వ లక్ష్యం. ఏఐ ఆధారిత ప్రణాళికలు పర్యావరణానికి అనుకూలమైన ప్రాజెక్టులను నిర్ధారించనున్నాయి. సమయానికి వేతనాలు రావడం, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం జీవితాలను మార్చేసిందని లబ్ధిదారులు అంటున్నారు . 2024 సంస్కరణలు కేవలం ఉపాధి హామీ పథకం కంటే ఎక్కువ. ఇవి గ్రామీణ భారతదేశాన్ని సాంకేతికంగా శక్తివంతం చేసే దిశగా ముందడుగు. కృత్రిమ మేధస్సు ఆధారంగా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, ఈ పథకం "ఉపాధి" నుండి "సుస్థిర అభివృద్ధి" దిశగా ప్రయాణిస్తోందనీ పౌర స్పందన వేదిక డా . సిహెచ్ నవీన్ కుమార్ రెడ్డి విశ్లేషించారు


# భగవంతుడి నామస్మరణంతో మనశ్శాంతి

### శ్రీ సత్య సాయి సేవాసదనం ప్రారంభంలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ డైరెక్టర్ ఆర్‌జే రత్నాకర్





**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 5:** ఎక్కడైతే భజన ఉంటుందో అక్కడ విభజన ఉండదని భగవంతుని నామస్మరణం మనశ్శాంతికి ఐకమత్యానికి నిలయంగా మారుతుందని,శ్రీ సత్య సాయి నామస్మరణతో ఆత్మశాంతి లభిస్తుందని ప్రతి ఒక్కరూ మనసు ప్రశాంతంగా ఉండేలా భగవంతుని నామస్మరణ చేసుకోవాలని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ డైరెక్టర్, శ్రీ సత్య సాయి బాబా వారసులు ఆర్జే రత్నాకర్ అభిప్రాయపడ్డారు. గోరంట్ల పట్టణంలో జిల్లాలో ఎక్కడలేని విధంగా అతి సుందరంగా ప్రశాంత వాతావరణమధ్య అన్ని రంగులతో శ్రీ సత్య సాయి సేవ సదనం భవనాన్ని నిర్మించి ప్రారంభించడం అభినందనీయమని అవునా నిర్మాణ నికి కారకులైన సత్యసాయి భక్తులు, శ్రీ సత్య సాయి భజన మండలి జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి, వెంకట శివారెడ్డి దంపతులను ఆర్ జే రత్నాకర్ అభినందించారు. గోరంట్ల మండల కేంద్రంలో బుధవారం సత్యసాయి సేవా సదన్ భవన ప్రారంభోత్సవానికి ఆర్ జె రత్నాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని



ప్రధాన రహదారి వద్ద నుంచి కార్యక్రమ నిర్వాహకులు వెంకట శివారెడ్డి విజయ లక్ష్మి ల ఆధ్వర్యంలో ఆర్జే రత్నాకర్ ను మంగళ వాయిద్యాలు మధ్య ఘన స్వాగతం పలికారు, అనంతరం భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో భవనంలోని సాయి భజన సమావేశ హాలులో జ్యోతి ప్రజల, సత్య సాయి చిత్రపటానికి మంగళ హారతి వంటి కార్యక్రమాల్లో రత్నాకర్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్జే రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో శ్రీ సత్య సాయి సేవా కార్యక్రమాలు కొనసాగు తున్నాయని సత్య సాయి శతజయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నా మని ఈ కార్యక్రమాలకు అనేక దేశాల నుంచి లక్షలాది మంది జనంఅనేక దేశాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తున్నారని తెలిపారు, సత్యసాయి జిల్లాలోని రూరల్ ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా అతి సుందరంగా సత్యసాయి సేవాసదన్ భవనం నిర్మించడం శుభ పరిణామాన్ని సాయి నామస్మరణతో మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలలో హస్త కళల డైరెక్టర్ పులేరు సోమశేఖర్, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, పొగాకు హరి ప్రసాద్, సుబ్బరాయుడు,వరుణ్ నాయక్, మురళి నాయక్ తో పాటు గోరంట్ల సీఐ బోయ శేఖర్, ఎస్ ఐ రామచంద్ర, పోలీసు సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు ,సత్యసాయి భక్తులు, భజన మండలి సభ్యులు, సేవాదళ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్టూడెంట్స్ తో కాళ్లు నొక్కించుకున్న టీచర్ సస్పెండ్

**శ్రీకాకుళం, సూర్య వాస్తవం, నవంబర్ 5:** పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయురాలు వారితో కాళ్లు పట్టించుకున్న ఘటన శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో వెలుగు చూసిన విషయం విదితమే. ఉపాధ్యాయురాలు సుజాత సెల్ ఫోన్ లో మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంటున్న వీడియో ఆలస్యంగా బయటకు వచ్చింది. విచారణ అనంతరం ఉపాధ్యాయురాలు సుజాతను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# టీచర్లకు అగ్నిపరీక్షలు



**హైదరాబాద్, సూర్య వాస్తవం, నవంబర్ 5:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2025) గుది బండలా మారింది. 2011కి ముందు డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సర్వీస్‌లో కొనసాగాలంటే టెట్ ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1వ తేదీన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. వీరంతా రెండేళ్లలోపు టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని గడువు ఇచ్చింది. అయితే ఐదేళ్లలోపు సర్వీసు ఉన్నవారికి మాత్రం టెట్ నుంచి మినహాయింపు ఇచ్చారు. వీనే పదోన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణులు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇప్పుడు ఈ నిబంధనలు ఉపాధ్యాయులను కలవరపెడుతున్నాయి.రాష్ట్రంలోని ప్రస్తుతం విధుల్లో ఉన్న 1.8 లక్షల మంది టీచర్లు ఉన్నారు. వీరంతా రెండేళ్లలో టెట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. వీరిలో పీఈటీ, పీడీలకు టెట్ అవసరం లేదు. వీరిని మినహాయించే దాదాపు లక్షన్నర మంది టీచర్లు టెట్ పరీక్షలో అర్హత సాధించవల్సి ఉంటుంది. విద్యాహక్కు చట్టం 2010 ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. 2010 తర్వాత ఉపాధ్యాయ పోస్టులలో చేరిన వారంతా టెట్ ఉత్తీర్ణత సాధించి చేరిన వారే కావడం విశేషం. 2010 కంటే ముందు కేవలం డీఎస్సీ పరీక్షను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఇందులో ప్రతిభ కనబరచిన వారికి ఉపాధ్యాయ పోస్టులు ఇచ్చారు. అయితే ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో 2027 ఆగస్టు 31వ తేదీలోపు వీరంతా టెట్ ఉత్తీర్ణులు కావాల్సి ఉంది.సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఒకవేళ రెండేళ్లలో వీరంతా టెట్ ఉత్తీర్ణత సాధించలేకుంటే ఉద్యోగం వదులుకోవల్సి ఉంటుందని తీర్పు సందర్భంగా సుప్రీం స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లోని ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చట్టాన్ని పరిగణలోకి తీసుకొని ఇన్ సర్వీస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ టెట్ ఉత్తీర్ణత సాధించాలని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని ఎన్‌సీటీఈ మార్గదర్శకాలలో సవరణ చేసే విధంగా రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. టెట్ పరీక్ష ఉపాధ్యాయులకు గుడిబండగా మారిందని, పాతికేళ్లకు పైగా ఉద్యోగం చేస్తున్న ఉపాధ్యాయులు ఇప్పుడు చదివి రాయాలంటే విద్యార్థుల భవిష్యత్ ఏమౌతుందో కనీసం పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇటు టెట్ పరీక్షకు చదవాలా? విద్యార్థులకు చదువు చెప్పాలా? అంటూ ప్రశ్నిస్తున్నారు. మరోవైపు కూటమి సర్కార్ టెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి నవంబర్ 23వ తేదీ వరకు అవకాశం ఇచ్చింది. దీంతో ఇన్ సర్వీస్ టీచర్లంతా టెట్ రాయాలా? వద్దా? అంటూ మల్లగుల్లాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేసి మినహాయింపు ఇస్తుందేమోనని ఆశతో ఎదురు చూస్తున్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854